
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
బుధవారం 27 - 11 - 2024

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

# సంవిధాన్ దివస్ వేడుకలు

వజ్రకరూర్, నవంబర్ 26 (అనంత ప్రభ)

వజ్రకరూరు మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం దగ్గర మంగళవారం తహసిల్దార్ నయాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు, అమృతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ నయాజ్ అహ్మద్, డిప్యూటీ తహసిల్దార్ నరేష్, మండల విద్యాశాఖ అధికారి ఎర్రి స్వామి, రీ సర్వే డిప్యూటీ తాహసిల్దార్ కేశవరెడ్డి, విశ్రాంతి ఉద్యోగి నేతాజీ సుభాష్ చంద్రబోస్ జాతీయ అవార్డు గ్రహీత హాజీ పట్టా ఖాజాపీరా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత సామాజిక సేవ స్వచ్ఛంద కార్యకర్త ఎం బెంజిమెన్, భారత సేవా రత్న జాతీయ అవార్డు గ్రహీత, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఎంపీ మల్లికార్జున లు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది 1947 ఆగస్ట్ 15న

మన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించేందుకు పలువురు విద్యావేత్తలు, న్యాయనిపుణులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను ఏర్పాటు చేశారు.

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడమంటే అంత సులువు కాదు.

అందుకే రెండేళ్లకు పైనే (2 సం.. ల 11 నెలల 18 రోజులు) సమయం పట్టింది.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని డ్రాఫ్ట్ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగం రూపొందింది.

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది 1950 జనవరి 26న అని అందరికీ తెలుసు.

అందుకే ఆ రోజున గణతంత్ర దినోత్సవం జరుపుకొంటారు.

అయితే ఆ రాజ్యాంగానికి ఆమోదముద్ర పడింది మాత్రం గణతంత్ర దినోత్సవానికి సరిగ్గా రెండు నెలల ముందు

అంటే 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని సభలో ప్రవేశపెట్టే ముందు అప్పటి



రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్... మహాత్మాగాంధీకి నివాళులు అర్పించి ప్రసంగించారు.

రాజ్యాంగాన్ని ఆమోదించిన తర్వాత జాతీయ గీతం 'జనగణమన'ను స్వాతంత్ర్య సమరయోధురాలు పూర్ణిమా బెనర్జీ ఆలపించారు.

1949 నవంబర్ 26న రాజ్యాంగానికి ఆమోదముద్ర పడినా... రాజ్యాంగ దినోత్సవం నిర్వహించలేదు.

ఆ ఆనవాయితీ 2015లో మొదలైంది.

ప్రతీ ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవాలని భారత ప్రభుత్వం 2015 నవంబర్ 19న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

రాజ్యాంగం గొప్పదనాన్ని తెలిపే ప్రసంగాలు, ఉపన్యాసాలు, వ్యాసరచన లాంటి కార్యక్రమాలను ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలని సూచించింది.

2015 నుంచి ప్రతీ ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకొంటున్నాం.

రాజ్యాంగ దినోత్సవాన్ని "సంవిధాన్ దివస్"అని కూడా పిలుస్తారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అశ్వర్థ నారాయణ , జూనియర్ అసిస్టెంట్ కీర్తి , మానస, వీఆర్వో పట్టా దాదాకలందర్, భరత్, తిమ్మప్ప, ఛత్రు నాయక్,ముత్యాలు, మారెప్ప, సర్వేర్ ఓబన్న వీఆర్ఏలు రాజశేఖర్, తిప్పయ్య, గంగాధర్, రమాదేవి, నాగవేణి తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగుల కష్టాలు చూసి చలించిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి




అనంతపురం, నవంబర్ 26 (అనంత ప్రభ)

అనంతపురం నగరంలోని 2వ డివిజన్ వినాయక్ నగర్, భాగ్యనగర్ లలో దివ్యాంగుల కష్టాలు చూసి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చలించిపోయారు. మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఆయన మంగళవారం ఉదయం 2వ డివిజన్ లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్న క్రమంలో ముగ్గరు వికలాంగుల ధీన స్థితిని చూసి చలించిపోయారు. కాయల అఖిల, వెనుగోపాల్, పుష్పలత ఇళ్ల వద్ద చాలా సేపు ఎమ్మెల్యే ఉండి.. వారి కష్టాలు తెలుసుకున్నారు. పూర్తి స్థాయి వికలత్వంతో వారు మంచానికి పరిమితం కావడం చూసి ఆయన ఒకింత ఉద్వేగానికి గురయ్యారు. వీరిలో ఇద్దరి పరిస్థితి గురించి కుటుంబ సభ్యులు చెప్పుకుంటూ కన్నీరు పెట్టుకున్నారు. దీంతో దగ్గుపాటి వారిని ఓదార్చారు. వీరికి పింఛన్ వస్తుందా ఆరా తీయగా.. వికలత్వ పింఛన్ కింద 6వేలు వస్తోందని చెప్పారు. వీరికి మరింత సాయం అందేలా చూస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి వారికి హామీ ఇచ్చారు. ఏకష్టం వచ్చినా.. తన కార్యాలయానికి రావాలని భరోసా ఇచ్చారు. మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం ముగిసిన వెంటనే కార్యాలయానికి వెళ్లిన తర్వాత డీఎంహెచ్ఓకు ఈ ముగ్గరి గురించి వివరిస్తూ లేఖ రాశారు. వీరికి ప్రస్తుతం 6వేల రూపాయల పింఛన్ మాత్రమే వస్తోందని.. అయితే వీరు పూర్తిగా మంచానికి పరిమితమయ్యారని తెలిపారు. అందుకే వీరికి 100శాతం వికలత్వం కింద ఇచ్చే 15వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని డీఎంహెచ్ఓకు లేఖ రాశారు. కచ్చితంగా వీరికి 15వేల రూపాయం పింఛన్ వచ్చేలా చూస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందించారు. మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఆయన ప్రజా సమస్యలు తెలుసుకోవడమే కాకుండా వాటి కష్టాల తీర్చేందుకు ఎంత వేగంగా స్పందిస్తున్నారో ఈ సంఘటనే ఉదాహరణగా నిలుస్తోందని 2వ డివిజన్ ప్రజలు అన్నారు..

# సందర్భంగా స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములో భారత రాజ్యంగ దినోత్సవ వేడుకలు

అనంతపురం, నవంబర్ 26 (అనంత ప్రభ)

భారత రాజ్యంగ దినోత్సవ సందర్భంగా స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయపు ప్రధాన సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి అనంతపు-రము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. కార్యక్రమంలో మొదటగా డా.బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్ర పటానికి పుష్ప నివాళులు అర్పించారు. అనంతరం చైర్ పర్సన్ గారు సభను ఉద్దేశించి మాట్లాడుతూ, మనం ఈ రోజు స్వేచాగా మాట్లాడుతూ, స్వేచాగా జీవించడానికి మరియు మన దేశంలోని చట్టాలన్ని%శీ%టికీ మూలాధారం - ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం అయిన మన భారతదేశ రాజ్యాంగం అని, ఈ రాజ్యాంగ రూపకల్పనలో అనేక మంది మహనీయుల కృషి ఉన్నదని కొనియాడారు. సమాజంలో ఆర్థిక,సామాజిక సమానతల అవసరాన్ని, అందరికి అవకాశాలను కల్పించడానికి ముఖ్య కారకులు మన రాజ్యాంగ పిత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన డా. బి.ఆర్..అంబేద్కర్ గారు, వారి జీవితాన్ని దేశానికి అంకితం చేసి వారు ఎదుర్కొన్న అవమానాలు, అసమానతలు ఈ దేశంలో మరెవ్వరు పడకూడదు అని, దాదాపు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి, మంచి ఎక్కడున్నా స్వీకరించాలి అనే విషయాన్ని అనుసరిస్తూ, అనేక దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, ఆ దేశ రాజ్యాంగంలోని విశిష్టమైన లక్షణాలను మన



దేశానికి, మన ప్రజలకు ఉపయోగపడే విశిష్టమైన రాజ్యాంగంగా రూపొంది%శీ%చారు. కాబట్టి ప్రతి ఒక్కరు రాజ్యాంగ విలువలను, ఆశయాలను తెలుసుకుని, రాజ్యాంగ స్ఫూర్తిని అలవరచుకోవాలని, దేశానికి కాకపోయినా మన కుటుంబం, మన ఆఫీస్, మన చుట్టూ ఉన్న సమాజంలో మనం ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఇంచార్జ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ వెంకట సుబ్బయ్య గారు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరలో 10వేల ఇళ్ల నిర్మాణల్ని పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తాం

అనంతపురం, నవంబర్ 26 (అనంత ప్రభ)


అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో త్వరలో 10వేల ఇళ్ల నిర్మాణల్ని పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తున్నామనిఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఆయన రెండవ డివిజన్ వినాయక నగర్, భాగ్యనగర్ లలో పర్యటించారు. ఉదయం 7 గంటల నుంచి కాలనీల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఇళ్లు, డ్రైనేజీ, రేషన్ బియ్యం సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గతంలో టిడ్కో ఇళ్ల కోసం డబ్బులు చెల్లించినా.. ఆరేళ్లుగా అతిగతి లేదని వాపోయా-రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఒక్క ఇళ్లు కూడా నిర్మించకుండా లబ్ధిదారులకు మాయమాటలు చెబుతూ కాలం గడిపారని విమర్శలు చేశారు. ఐదేళ్ల క్రితం తెలుగుదేశం పార్టీ హయాంలో నిర్మాణాలు ఎక్కడ ఉన్నాయో ఇప్పుడు కూడా అక్కడే ఉన్నాయని... కేవలం రంగులు మాత్రమే మార్చారన్నారు. త్వరలోనే పదివేల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి



లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు వివరించారు. మరోవైపు రేషన్ బియ్యం సక్రమంగా అందించకుండా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారని.. ఈ అక్రమ రవాణాను కచ్చితంగా అడ్డుకుంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. నగరంలో ఐదేళ్ల కాలంలో ఒక్క కాల్వ కూడా తవ్వ లేదని... ఉన్న డ్రైనేజీల్లో పూడిక కూడా తీయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొచ్చి, డంపింగ్ యార్డ్ సమస్యకు కూడా పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు...

# నూతన సిఐ రాజు ను మర్యాదపూర్వకంగా కలిసిన చోళసముద్రం గ్రామ సర్పంచ్

- సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన రాజు
- మర్యాదపూర్వకంగా కలిసిన తెదేపా నాయకులు వడ్డే రాజప్ప
- గ్రామాలలో ప్రతి ఒక్కరు శాంతి భద్రతల పట్ల జాగ్రత్తగా మెలగాలి.సిఐ



కూడేరు, నవంబర్ 26 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రములోని పోలీస్ స్టేషన్ కు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రాజు సోమవారం రోజున పదవి బాధ్యతలు చేపట్టడంతో సీఐని కలవడానికి చోళ సముద్రం గ్రామ సర్పంచ్ వడ్డే రమాదేవి భర్త రాజప్ప టిడిపి నాయకులు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు , ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ,గతంలో కూడేరు మండలం నందు ఎస్సైగా విధులు నిర్వహించడం జరిగిందని,మరి బదిలీపై కూడేరు పోలీస్ స్టేషన కు నకు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రావడం చాలా అభినందనీయమని ఆయన అన్నారు.మండల వ్యాప్తంగా ప్రతి గ్రామం నుండి అన్ని విషయాల్లో క్షుణ్ణంగా స్పష్టత ఉందని అదేవిధంగా శాంతిభద్రతల పట్ల ఎలాంటి విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ శాంతిభద్రతల పట్ల జాగ్రత్తగా మెలగాలని ఆయన అన్నారు. ప్రజలు కు అనునిత్యం అందుబాటులో ఉ ంటానని గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ప్రజలు జాగ్రత్తగా మెలగాలని ఆయన అన్నారు. అదేవిధంగా చోళసముద్రం గ్రామ సర్పంచ్ భర్త వడ్డే రాజప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల హారాలతో శాలువాలు కప్పి ఆయనను అభినందించారు.ప్రజల కు సమస్యల ఏ ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సమస్యలను పరిష్కార దిశగా ప్రయత్నిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చోళ సముద్రం గ్రామ సర్పంచ్ వడ్డే రమాదేవి భర్త రాజప్ప , గోవిందు, తిప్పయ్య, పలువురు టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సిఐ అభినందించారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం

అనంతపురం, నవంబర్ 26 (అనంత ప్రభ)

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మరియు ఇతర కార్యాలయ సిబ్బంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిడాక్టర్ ఈబీదేవి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఆమోదించగా జనవరి 26 1950 నుంచి రాజ్యాంగ ము అమల్లోకి వచ్చిందని

భారత రాజ్యాంగం వల్ల దేశంలో ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించడానికి అవకాశం ఉన్నదని భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో



కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవి శంకర్ , ఇన్చార్జి డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ ఈ ఓ గంగాధర్, కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాసులు విజయభాస్కర్ రెడ్డి , హెచ్ ఈ ఓ సత్యనారాయణ, పీఎంఓ నాగన్న, సీనియర్ అసిస్టెంట్ పవన్ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధితులకు ఆర్థిక సాయం..

పామిడి, నవంబర్ 26 (అనంత ప్రభ)

గుంతకల్ నియోజకవర్గం పామిడి పంచాయతీ 20వ వార్డు గల కేశవ అనే వ్యక్తికి ఈ మధ్యకాలంలో పక్షవాతం వచ్చినందున వారి కుటుంబ సభ్యులు మన గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కి మెడికల్ బిల్లులు, హాస్పిటల్ బిల్లులు సమర్పించడం జరిగింది. గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, గుమ్మనూరు ఈశ్వర్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు బొమ్మ మోహన్, కృష్ణ, 20 వార్డు



ఇన్చార్జ్ బంకు రాజు పాల్గొనడం జరిగింది..

AP 4PG 27 11 2024 wednesday qxp_Layout 1 26-11-2024 09:52 PM Page 2



## జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం



ఉరవకొండ, నవంబర్ 26 (అనంత ప్రభ)
జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పేద మధ్యతరగతి ధనికులు అన్నటువంటి కులమత బేధాలుగాని తారత-మ్యములు గాని ఏమియు లేకుండా దేశ ప్రజలందరూ ఈ దినమున సమాన న్యాయం పొందుతూ ఉన్నారు రాజ్యాంగం అనేటువంటిది స్వేచ్ఛ స్వతంత్రం సమానత్వం సమాన న్యాయం అనేటువంటి హక్కులను ప్రతి ఒక్కరికి అందించి ఉన్నందువలనే ఈ దినమున ప్రతి ఒక్కరూ రాజ్యాంగం ఇచ్చినటువంటి స్వేచ్ఛలో జీవిస్తూ ఉన్నారు. .
ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం కమిటీ గౌరవ అధ్యక్షులు తమ్మన్న ప్రెసిడెంట్ లేపాక్షి వైస్ ప్రెసిడెంట్ సోమశేఖర్, ట్రెజరర్ గంగోల రాజు సెక్రటరీ రాజేష్ ఈసీ మెంబర్స్ మోహన్ అజిత్ మల్లికార్జున ప్రజలు పాల్గొన్నారు.

## వాణిజ్య పన్నుల శాఖపై మంత్రి పయ్యావుల సమీక్ష




ఉరవకొండ, నవంబర్ 26 (అనంత ప్రభ)
జీఎస్టీ ఎగవేతలని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు పయ్యావుల దిశా నిర్దేశం.జీఎస్టీ రిజిస్ట్రేషన్లు చేయించుకుంటే కలిగే లాభాలను వ్యాపారులకు. వివరించాలని మంత్రి కేశవ్ సూచన.డీలర్ ఫ్రెండ్లీ ప్రభుత్వమనే విషయాన్ని వ్యాపారులకు అర్థమయ్యేలా వ్యవహరించాలన్న కేశవ్.అవినీతి రహితంగా వాణిజ్య పన్నుల శాఖను తీర్చిదిద్దాలని మంత్రి పయ్యావుల ఆదేశం.
రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అధికారులు, ఉద్యోగులతో ప్రమాణం చేయించిన మంత్రి పయ్యావుల కేశవ్.

## భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులు



ఉరవకొండ, నవంబర్ 26 (అనంత ప్రభ)
భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఉరవకొండ పట్టణంలోని టవర్ క్లాక్ దగ్గర నెలకొల్పిన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చాబా ల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ గారు ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత నాయకులుమీనుగ రఘుపతి, పీతా నరసింహులు, బైనే భార్గవ్, మైనార్టీ నాయకులు లాలు సాహెబ్, వాల్మీకి సంఘం నాయకులు జగన్ సూరి పాల్గొన్నారు

## బి. యాలేరు సనప గ్రామాలలో పొలంపిస్తుంది కార్యక్రమం



ఆత్మకూరు, నవంబర్ 26 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల స్థానిక మండల పరిధిలోని బి . యాలేరు,సనప గ్రామాలలో మంగళవారం రోజున 26-11-2024 న పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏం. రవి , ఏడిఏ (ఆర్) అనంతపురం డివిజన్ హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో భాగంగా స్థానిక రైతు గోవిందు పొలంలో కంది పంట ను పరిశీలించారు.వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న పథకాలను మరియు రబి 2024 పంటలకు ఇన్సూరెన్స్ గురించి రైతులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే. సాయి లక్ష్మి (ఇంచార్జి ), ఏఈఓ సుజిత,హార్టికల్చర్ హెచ్ ఇ ఓ శ్రీనివాసులు, ఆర్ కే ఎస్ సిబ్బంది ఆశు, రూపేష్, హేమ , గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కృష్ణమ్మను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి



ఆదోని, నవంబర్ 26 (అనంత ప్రభ)
వాస్తవాలు రాసే ఓ విలేఖరి పై చర్యలు తీసుకోవాలని అనవసరంగా డి.ఎస్.పి కి ఫిర్యాదు చేసిన ఆదోని టీడీపీ మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మను టీడీపీ నుండి సస్పెండ్ చేయాలని జారిన విలేకరి సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆదోని మండలం కపటి గ్రామా వైసిపి అధినేత గండల వినోద్ కుమార్ మా వైసిపి నేతలు అప్పుడు అదే ఆంధ్రజ్యోతి పత్రికలో ప్రచురించిన అప్పుడు 5 సంవత్సరాలలో ఎప్పుడైనా ఎవరికైనా కంప్లైంట్ ఇచ్చేమా విలేకరులకు స్వేచ్ఛగా ఇవ్వాల్సిన బాధ్యత ప్రజలకు నాయకులది మా వైసిపి నేతలు ఆంధ్రజ్యోతి పత్రిక విలేఖరికు మా అభినందనలు...

## కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారీ ర్యాలీ




అనంతపురం, నవంబర్ 26 (అనంత ప్రభ)
కార్మిక వ్యతిరేక లేబర్ చట్టాలను ఉపసంహరించు కోవాలని చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లింగమయ్య డిమాండ్ చేశారు. కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలు నిరసిస్తూ. దేశవ్యాప్తంగా 500 కలెక్టరేట్ కార్యాలయం వద్ద కార్మిక రైతాంగ చేతి వృత్తిదారుల సమైక్య యువజన విద్యార్థి సంఘాలు,కార్మిక, చేనేత, యువజన మహిళా సంఘాల నాయకులు మంగళవారం స్థానిక లలిత కళ పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లింగమయ్య మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ కార్మిక మహిళ వ్యతిరేకంగా అనేక చట్టాలను రూపొందిస్తోందన్నారు. ప్రజలు కాంక్ష ప్రజాజీవన అభివృద్ధి కోసం పాటుపడకుండా పెట్టుబడిదారీ వ్యవస్థను పెంచి పోషించే విధంగా ప్రభుత్వ రంగ స్థలాలను వేలంపాటలో అమ్మడానికి ప్రయత్నం చేస్తానని చెప్పడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రోజు-రోజుకీ నిరక్షరాస్యత నిరుద్యోగం పెరుగుతున్న సమయంలో ఆ వైపున చట్టాలను తీసుకురాకుండా రైతాంగ నల్ల చట్టాలతో రైతుల్ని ఇబ్బంది పెట్టే విధంగా లేబర్ చట్టాల సవరణ ద్వారా లేబర్ కోడ్ ని ఉల్లంఘికంగా కార్మికులకు వ్యతిరేకంగా అనేక చట్టాలను రూపొందిస్తానని కార్మిక బోర్డు ఏర్పాటు చేసి వాళ్లకు నిధులు కేటాయించకుండా వారికి పనిముట్లు కూడా ఇవ్వడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక నిరంకుశ వైఖరితో ధోరణితో అనేక ప్రయత్నాలు చేస్తూ దేశ ప్రజలను ఓట్ల రూపంలో ఓటుగానే చూస్తున్నారని వారి జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచే ప్రయత్నం చేయట్లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆ కార్మిక వ్యతిరేక లేబర్ చట్టాలని ఉపసంహరించుకొని రైతాంగ కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకొని ఆ సంఘాలకు సంఘాలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వాలు ప్రయత్నించాలన్నారు . చేతి వృత్తిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించి వాళ్ళకి విధులు కేటాయించే విధంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరుతూ ఇలాంటి నిరంకుశ నిర్లక్ష్య ధోనిని విడనాడాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ య-ువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి సంతోష్,గొర్లు మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పోతలయ్య, చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సి.వి.హరి కృష్ణ,జిల్లా ఉపాధ్యక్షుడు నాగప్ప, రైతు సంఘం నాయకులు రామాంజనేయులు, నాయకులు వీరాంజి , యువజన సమాఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించిన దళిత హక్కుల పోరాట సమితి



కూడేరు, నవంబర్ 26 (అనంత ప్రభ)
కూడేరు మండలం ఎంపీడీవో కార్యాలయం ఆవరణం నందు దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం రోజున అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కొర్ర కోడు కుంటేన్న, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నారాయణపురం లక్ష్మన్న, జే. కిరణ్ కుమార్ ఇంజనీర్ బెంగళూరు, ఆషాద్ మారన్న, ఇప్పేరు సుబ్బరాయుడు, అంబేద్కర్ కు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్గా ఎన్నికై తొమ్మిది మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసుకొని ఇతర దేశాల రాజ్యాంగాన్ని చట్టాలని రెండు సంవత్సరాల 11 నెలల 11 రోజులు అహర్నిశలు శ్రమించి భారతదేశంలోని విభిన్న జాతులు విభిన్న సంస్కృతులు విభిన్న మతాలకు అనువైన రాజ్యాంగాన్ని రచించడంలో కీలక పాత్ర పోషించడం జరిగింది. భారతదేశ గర్వించదగ్గ రాజ్యాంగాన్ని రచించి సరిగ్గా ఈ రోజున నవంబర్ 26వ తారీఖున 1949న పార్లమెంటుకు సమర్పించడం జరిగిందని ఆయన అన్నారు.

## కొర్రకోడు,హంసాపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



కూడేరు, నవంబర్ 26 (అనంత ప్రభ)
కూడేరు మండలం లోని కొర్రకోడు మరియు హంసాపల్లి గ్రామాలలో మంగళవారం రోజున మండల వ్యవసాయ అధికారి విజయకుమార్
ఆధ్వర్యం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను గ్రామ రైతులకు తెలియచేసారు. అలాగే వర్షాభావ ప్రాంతాల అభివృద్ధి పథకం (ఆర్ ఏ డి)ఖరీఫ్ 2024 లో వేసిన కంది, ఆముదం పంటలలో సమగ్ర సస్యరక్షణ రబీ 2024-25 వేరుశెనగ లో సమగ్ర ఎరువుల యాజమాన్యం పునర్వ్యవస్తీకరించిన ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం (రబి 2024-25) గురించి రైతులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు ఏకీల రామాంజి,ప్రకాష్ నాయుడు , ఆంజనేయులు విక్రమార్క మారుతి, అశోక్ రామాంజీ,మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, ఉద్యాన అధికారి నెట్టికంటయ్య, విహెచ్ఎ రాజకుమార్ ఏపీ సీ ఎన్ ఎఫ్ , ఐ సి ఆర్ పి సిబ్బంది. శివానంద మరియు శివశంకర్ మరియు గ్రామ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## పోరాటాలతోనే హక్కులు సాధించుకుందాం, వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న



కూడేరు, నవంబర్ 26 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ నందు విహెచ్పిఎస్ 18వ ఆవిర్భావ దినోత్సవం జిల్లా అధ్యక్షులు జానకి రాముడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగ విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నవంబర్ 26 2007లో కృష్ణ మాదిగ గారి ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగ ఆరు నెలల పాటు వికలాంగుల కోసం ఎన్నో సభలు సమావేశాలు ఏర్పాటు చేసి వికలాంగులలో ఆత్మస్థైర్యం చైతన్యం నింపుతు ఆనాటి నుండి నేటి వరకు ప్రభుత్వాలతో ఎన్నో పోరాటాలు చేయడం వలనే 75 రూపాయల 225 1500 పెన్షన్ నుండి నేడు 5000 10000 15000 రూపాయలు పెన్షన్ తీసుకుంటున్నామని ఈఘనత కృష్ణమాదిగ గారి పోరాట ఫలితమేనని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని విహెచ్పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పిలుపునిచ్చారు.
పెన్షన్ తో పాటు బడ్జెట్ పెంపు వికలాంగులకు హోములు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు మోటార్స్ వెహికల్స్ 2016 వికలాంగుల చట్టం పునర్నిర్మాణం మ్యారేజ్ ఇన్సెంటివ్ అంథోదయ కార్డులు ఇళ్ల స్థలాలు సబ్సిడీ లోన్లు పండ్స్ చదువుకుంటున్న వికలాంగులు కొరకు ప్రత్యేక వసతి ఇలాంటివి ఎన్నో తదితర వాటిని ఉద్యమాల ద్వారానే సాధించుకున్నామని భవిష్యత్తులో కూడ ఇటువంటి వాటి పెంపు కోసం మరొకసారి పోరాటం చేయుటకు వికలాంగులు సిద్ధంగ ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ సామ్రాట్ కేబీ డాక్టర్ మధు, ఎంఎస్పి జిల్లా కన్వీనర్ బండారు కదిరప్ప, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు జానకిరాముడు, కళమండలి అధ్యక్షులు పుల్లన్న, విహెచ్పిఎస్ విద్యార్థి నాయకుడు విజయభాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రంగనాథ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు జయమ్మ, ఎంఆర్పిఎస్ మహిళ అధ్యక్షురాలు స్వతంత్రకుమారి, విహెచ్పీఎస్ మహిళలు పద్మ, హుస్సేన్ బి, వీహెచ్పీఎస్ నగర అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## భారత్ గ్యాస్ ఏజెన్సీ దోపిడీపై తాసిల్దార్ కి మెమరాండం



శింగనమల, నవంబర్ 26 (అనంత ప్రభ)
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గార్లదిన్నె మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో భారత్ గ్యాస్ ఏజెన్సీ దోపిడీపై జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనాథ్ చౌదరి సిపిఐ మండల కార్యదర్శి వన్నూరు స్వామి ఆధ్వర్యంలో తాసిల్దార్ కి మె-మరాండం ఇవ్వడం జరిగింది.
గార్లదిన్నె మండలంలో ఇల్లూరు భారత్ గ్యాస్ ఏజెన్సీ వారు డెలివరీ బాయ్స్ మండలంలోని పల్లెటూర్లలో 870 రూపాయలు గ్యాస్ ధర ఉండగా ట్రాన్స్పోర్ట్ ఛార్జి 30 రూపాయలు కలిపి 900 రూపాయలు డెలివరీ చేయడం జరుగుతుంది. ఇది కాకుండా వారికి జీతాలు తక్కువని వారు 900 నుంచి ₹1000 దాకా గ్రామాల్లోని ప్రజల నుంచి వసూలు చేస్తున్నారు దీనిపైన ఎమ్మార్వో వినతిపత్రం అందించి దీనిపైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది వెంటనే ఎంఆర్ఓ ఈరమ్మ మేడం స్పందించి గ్యాస్ ఏజెన్సీ యాజమాన్య%శీ% మాట్లాడి ఈ సమస్యను పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటానని తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా ఇలాంటి మోసాలు మళ్లీ జరగకుండా మండలంలో చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది అలాగే గ్రామాల్లోని సమస్యలు ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వారు స్పందించి వీటన్నిటి పైన కూడా కచ్చితంగా చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కారం చేసే విధంగా అధికారులను ఆదేశిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి అంజనమ్మ సీనియర్ నాయకులు డ్యాం కిష్ట, జగన్నాథ, శివమ్మ, కాశి, నరసింహులు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## అహుడా చైర్మన్ టీసీ వరుణ్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం, నవంబర్ 25 (అనంతప్రభ)
అనంతపురం ఈరోజు అహుడా చైర్మన్ టీసీ వరుణ్ కు శుభాకాంక్షలు తెలిపిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
ఇవాళ తన ఛాంబర్ లో ప్రమాణ స్వీకారం చేసిన టీసీ వరుణ్
వరుణ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి
టీసీ వరుణ్ పదేళ్ల పాటు పడ్డ కష్ట ఫలితానికి ఈ పదవి వచ్చింది
ఆయన కచ్చితంగా ఈ పదవికి వన్నె తెస్తారు.. ఎమ్మెల్యే దగ్గుపాటి
అహుడాను ప్రక్షాళన చేసి.. మంచి పేరు తీసుకురావాలని సూచన

## రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు



ఆత్మకూరు, నవంబర్ 26 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం స్థానిక మండల కేంద్రంలోని మంగళవారం రోజున 75 వ రాజ్యాంగ దినోత్సవాన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మరియు కేజీబీవీ పాఠశాల, జూనియర్ కాలేజ్ ల యందు ఘనంగా నిర్వహించడం జరిగింది. రాజ్యాంగము 1949 వ సం 26 తేదీన ఆమోదం పొంది 75 సంవత్సరం అయినందున మంగళవారం రోజున మండల కేంద్రంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రపంచము లోనే పెద్దదైన లిఖిత పూర్వక రాజ్యాంగం తయారు చేయడం జరిగింది. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా కేజీబీవి పాఠశాల యందు విద్యార్థినిలు యోగ జానపద, సాంప్రదాయ,నృత్యలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుమారి హేమలత, ఎంపీడీఓ జి లక్ష్మీనరసింహ, తహసీల్దార్, లక్ష్మేనాయక్, వైస్ ఎంపిపి విజయకుమార్ నాయక్.గ్రామ పెద్దలు శ్రీనివాస రెడ్డి, తెదేపా మండల కన్వీనర్ గంతి శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ శశాంక్ బాబు, సిపిఐ రామకృష్ణ,శివ, డిప్యూటీ తాసిల్దార్ బాలమ్మ, ఏవో నాగకృష్ణయ్య,శ్రీనివాసులు,ప్రభాకర్, కేజీబీవీ ప్రిన్సిపల్ లీమారోస్ తదతరులు పాల్గొన్నారు.

## కూడేరు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పి.ఎన్. పురం తెదేపా నాయకులు



కూడేరు, నవంబర్ 26 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రం నందు కూడేరు పోలీస్ స్టేషన్ కు సోమవారం రోజున పదవీ బాధ్యతలు చేపట్టిన నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజును మండల పరిధిలోని పి. నారాయణపురం తెదేపా నాయకులు మంగళవారం రోజున సిఐ చాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడేరు పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ గా విధులు నిర్వహించి, ఉద్యోగరీత్యా బదిలీ పై వెళ్లడం తిరిగి కూడేరు మండలానికి నూతన సీఐ గా ప్రమోషన్ పై రావడంతో బాధ్యతలు చేపట్టడం ఎంతో అభినందనీయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అభినందించిన వారిలో మహేందర్ రెడ్డి.రమేష్ రెడ్డి పి. ముత్యాల రెడ్డి ,ముత్యాల రెడ్డి, కేశవరెడ్డి, వి. ముత్యాల రెడ్డి, హనుమంత్ రెడ్డి, సంతోష్ రెడ్డి, బోయనారాయణస్వామి, పరమేష్, శీనా, పరమేష్ రెడ్డి, తదితరు టిడిపి నాయకులు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజును మర్యాదపూర్వకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కూడేరు సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన తెదేపా నాయకులు



కూడేరు, నవంబర్ 26 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కి నూతన సి ఐ గా రాజు సోమవారం రోజున బాధ్యతలు చెప్పడంతో , పి నారాయణపురం తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం రోజున సి ఐ రాజును మర్యాదపూర్వకంగా కలిసి కలిసి పూలహారాలతో శాలువాలు కప్పి ఆయనకు అభినందించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ గతంలో ఎస్సై గా విధులు నిర్వహించి మండల ప్రజలలో మంచి గుర్తింపు పొందిన ఎస్సై రాజుగా గుర్తింపు పొందారని సిఐగా మరి కూడేరు పోలీస్ స్టేషన్ కు పదోన్నతులపై తిరిగి రావడం తిరిగి చాలా అభినందనీయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు లక్ష్మన్న, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, సిపిఐ సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాములు, ఎస్ఎస్సి జిల్లా నాయకులు కొర్ర కొడు కుంటేన్న, జే .కిరణ్ కుమార్ ఇంజనీర్ బెంగళూర్, వన్నూరు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

AP 4PG 27 11 2024 wednesday qxp_Layout 1 26-11-2024 09:53 PM Page 3



## భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన బండారు శ్రావణి శ్రీ



శింగనమల, నవంబర్ 26 (అనంత ప్రభ)

భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ప్రజలందరికీ శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ దేశాల్లోనే అత్యున్నత స్థాయి ఉన్నందుకు గర్వపడుతున్నామని పేర్కొన్నారు. వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యత ను సంరక్షిస్తు, సౌభ్రాతృత్వం పెంపొందించడానికి, 26 నవంబర్, 1949న మన రాజ్యాంగ పరిషత్తు లో ఎంపిక చేసుకొని, శాసనంగా రూపొందించారని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తెలిపారు. ప్రతి ఒక్కరము రాజ్యాంగాన్ని గౌరవించి, దేశ ఖ్యాతి ప్రపంచ పటంలో ఉన్నత శిఖరం ఉండేందుకు పాటుపడాలని కోరారు.

## రాజ్యాంగ నిర్మాణం - మార్గ నిర్దేశం ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



శింగనమల, నవంబర్ 26 (అనంత ప్రభ)

సింగనమల. మండల కేంద్రంలోని బాబా అంబేద్కర్ పూలమాలవేసి. సమీపంలో ఉన్న రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ విగ్రహం వద్ద 75 రాజ్యాంగ దిన మహోత్సవంను మంగళవారం ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ఓబులేసు. ఎమ్మార్పీఎస్ నాయకుడు చిన్న జలాలపురం. నిర్వహించారు.

రాజ్యాంగం అంటే కేవలం రాత ప్రతిక కాదు ఒక జాతి జీవన విధానం నిరంతర చైతన్య స్ఫూర్తి అనే నినాదమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేర్కొన్న విషయాలను తెలుపుతూ రాజ్యాంగ నిర్మాణం – మార్గ నిర్దేశం గా ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏకాదశి ఆవిర్భావ దినోత్సవం..



పామిడి , నవంబర్ 26 (అనంత ప్రభ)

పామిడి పట్టణం లోని అతి ప్రాచీన తగ్గు దేవాలయం లో ఏకాదశి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా చేపట్టారు. ఉత్పన్న ఏకాదశి దినాన్ని భక్తులు ఆవిర్భావ దినోత్సవంగా ఆరాధిస్తారు. విష్ణు సహస్రనామపారాయణం గానం చేశారు. వేకువ ఝామున అభిషేక, అలంకరణ, అర్చనలు అర్చకులు విశ్వనాథ శర్మ గావించారు. శ్రీ అనంత, గజ, గరుడ లక్ష్మీనారాయణ స్వామి విగ్రహాలు పల్లకిలో ఉంచి ప్రాకరోత్సవం గోవింద నామ స్మరణ తో గావించారు..

# ప్రజాస్వామ్యానికి హక్కులే పునాదులు - ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు..




పామిడి , నవంబర్ 26 (అనంత ప్రభ)

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎద్దులపల్లి సర్కిల్ నందు ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు పూలమాలవేసి ఆయనను స్మరించుకుంటూ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి పౌరుడు ప్రాథమిక విధులను నిర్వర్తించాలన్నారు. భారత రాజ్యాంగాన్ని గౌరవించవలెను. రాజ్యాంగపు ఆదర్శాలను, సభలను, జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని గౌరవించవలెను. భారత స్వతంత్ర సంగ్రామంలో, ప్రోత్సహింపబడ్డ ఆదర్శాలను గౌరవించాలి. భారతదేశపు సార్వభౌమత్వాన్ని, అఖండత్వాన్ని, ఏకత్వాన్ని గౌరవించి, పెంపొందింపవలెను. అవసరం లేదా అవకాశం గలిగితే భారతదేశానికి సేవచేయుటకు ఎల్లవేళలా సిద్ధంగా వుండవలెను. భారతదేశంలో, కుల, మత, వర్గ, లింగ, వర్ణ విభేదాలు లేకుండా ప్రజలందరినీ గౌరవించవలెను. సోదరభావాన్ని, సౌభ్రాతృత్వాన్నీ పెంపొందించవలెను. స్త్రీల యొక్క గౌరవమర్యాదలను భంగపరిచే అమర్యాదకరమైన ఆచారాలను పద్ధతులను విడనాడాలి. మన భారతదేశంలో గల మిశ్రమ సంస్కృతినీ, మిశ్రమ, అద్భుత వారసత్వాన్ని కాపాడుకొన వలెను. ప్రకృతీ పరిసరాలైన అడవులను, సరస్సులను, నదులను, వన్యప్రాణులను, ఇతర జీవులను సంరక్షించుకొనవలెను. శాస్త్రీయ దృక్పథాన్ని, వైజ్ఞానిక విషయాలను పెంపొందించి జ్ఞానాభివృద్ధి కొరకు ఎల్లవేళలా పాటుపడవలెను. ప్రభుత్వ ఆస్తులను, ప్రజల ఆస్తులను కాపాడవలెను. హింసను విడనాడవలెను.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం..



గుంతకల్లు , నవంబర్ 26 (అనంత ప్రభ)

గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మూడో విడత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గుంతకల్లు నియోజకవర్గం మూడు మండలాల లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ అనారోగ్యం రీత్యా ఎంతోమంది తమ సొంత నిధులతో ఖర్చు పెట్టుకుని హాస్పిటల్లో చూపించుకుని తర్వాత తమ దగ్గరికి వచ్చి తమ సమస్యను తనతో చెప్పారని ఈ సమస్య ని గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి వారి సమస్యను వివరించడం జరిగిందని తద్వారా స్పందించిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గుంతకల్లు నియోజకవర్గం కు నాలుగు లక్షల 85 వేల రూపాయలు విడుదల చేయడం జరిగిందని, తాను ఎల్లవేళలా గుంతకల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలాఅండగా ఉంటానని గుమ్మనూరు జయరాం హామీ ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుల గుమ్మనీరు జయరాం, గుమ్మనూరు నారాయణ, గుమ్మనూరు నారాయణస్వామి, పామిడి ఇంచార్జి గుమ్మనూరు ఈశ్వర్, టిడిపి, జనసేన,బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు...

## పిజిఆర్ఎస్ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం



పుట్టపర్తి, నవంబర్ 26 (అనంత ప్రభ)

పిజిఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) లో నమోదైన అర్జీలను నాణ్యతతోనే పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. పిజిఆర్ఎస్ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాజధాని నుంచి సి సి ఎల్ ఏ కమిషనర్ జయలక్ష్మి వీక్షణ సమావేశం మంగళవారం నిర్వహించారు. జిల్లాలో నమోదయ్యే అర్జీల పరిష్కారంపై కమిషనర్ కు కలెక్టర్ వివరించారు. ప్రజల నుంచి వస్తున్న అర్జీలను తక్షణమే పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కలెక్టర్ చెప్పారు. అర్జీలు సమర్పించిన తక్షణమే వాటిని పరిశీలించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రీ సర్వే సాగుతోందని, తద్వారా వచ్చిన అర్జీలను ఆన్ లైన్ లో నిక్షిప్తం చేస్తున్నామన్నారు. నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూమల వివరాలను పునః పరిశీలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను సిసిఎల్ఏ కమిషనర్ జయలక్ష్మి ఆదేశించారు. రీ సర్వే వేగంగా పూర్తి చేయాలన్నారు. నీటి తీరువా పన్నులు వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ వీక్షణ సమావేశంలో జిల్లా నుంచి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయసారథి, పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ కలెక్టరేట్ లోని వివిధ విభాగాల ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అనుంపల్లి చెరువు ప్రెసిడెంట్ గా నడిపి లక్ష్మన్న..



పామిడి, నవంబర్ 26 (అనంత ప్రభ)

గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు గ్రామస్థుల ఒప్పందం మేరకు అనుంపల్లి గ్రామ చెరువు సర్పంచ్ గా గ్రామానికి చెందిన నడిపి లక్ష్మన్న ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉప సర్పంచ్ గా కంచం సుంకయ్య ని గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్బంగా ఎన్నికైన సభ్యులు ఎమ్మెల్యే మరియు తనయుడు ఈశ్వర్ ని పూలమాల తో ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమం లో అనుంపల్లి గ్రామ టిడిపి పెద్దలు మరియు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం



కళ్యాణదుర్గం, నవంబర్ 26 (అనంత ప్రభ)

భారత రాజ్యాంగ దినోత్సవం లో సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణంలోని స్థానిక నార్త్ ఉన్నత పాఠశాలలో ఇంచార్జ్ హెచ్ ఎం రాయల్ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలోరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఆయన చేసిన సేవలు నిర్మితమైన ఆయన ఉన్నత సాధన కోసం మనం కృషి చేద్దామని విద్యార్థులు చిన్నప్పటినుంచి మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అవలంబించుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాయల్ వెంకటేష్ ఫిజికల్ డైరెక్టర్ కిరణ్ చౌదరి ఉపాధ్యాయులు విజయ కుమారి షకీలా హేమలత పద్మావతి శివన్న కిష్టప్ప రాఘవేంద్ర వెంకటేష్ నాగరాజు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## పుట్టపర్తి కలెక్టరేట్ లో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



పుట్టపర్తి, నవంబర్ 26 (అనంత ప్రభ)

పుట్టపర్తి కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో 75 వ భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలలో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయసారథి జిల్లా ప్రభుత్వ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేశారు.









## ఈ 5 ఆసనాలతో మీ లివర్ సేఫ్..



లివర్ ఫెయిల్ అయితే, మన బాడిలో చాలా పనులు జరగవు. ఫ్యాటి లివర్స్, లివర్ ఫైబ్రోసిస్, హెపటైటిస్, లివర్ ఫెయిల్యూర్, లివర్ క్యాన్సర్ వంటి సమస్యల నుండి కూడా రక్షించడం కూడా చాలా ముఖ్యం. దీనికి మంచి ఫుడ్ తీసుకోవడం, హైడ్రేటెడ్‌గా ఉండం, మంచి నిద్రతో పాటు యోగాసనాలు కూడా హెల్ప్ చేస్తాయి. అవేంటంటే..

బాలాసన..

బాలాసనం.. ఇది చేయడం వల్ల వల్ల లివర్‌కి హెల్ప్ అవుతుంది. ఎలా చేయాలంటే...

ముందుగా మీ వెన్నెముకని స్ట్రెయిట్‌గా పెట్టి మోకాళ్ళపై కూర్చోవాలి. రెండు తొడలు ఛాతీకి తగిలేలా నెమ్మదిగా శర్షీరన్ని ముందుకు వంచాలి. తల మోకాళ్ళని దాటి నేల తాకే వరకూ ముందుకు వంగండి.
తర్వాత రెండు చేతులను కాళ్ళకు ఇరువైపులా నిటారుగా చేసి నేల వైపు చూడండి.
20 నుంచి 25 సెకన్ల పాటు ఈ పొజిషన్‌లో ఉండండి. తర్వాత సాధారణ స్థితికి రావాలి. కొన్ని సెకన్ల తర్వాత మళ్ళీ ఇలానే చేయండి. ఇలా రోజుకి 5 సార్లు చేయండి.

అనులోమ, విలోమ ప్రాణాయామం..

ప్రాణాయమం కూడా చాలా హెల్ప్ చేస్తుంది. ఇందులో ముఖ్యంగా అనులోమ్, విలోమ ప్రాణాయామం చేయాలి. ఇందులో ముక్కుని ఓ వైపు మూసి శ్వాసన పీల్చి, కాసేపు పట్టుకుని మరో వైపు కూడా ఇలా చేయండి. ఎలా చేయాలంటే..

ముందుగా పద్మాసనంలో కూర్చోండి.
రెండు చేతులను మోకాళ్ళపై ఉంచండి. కుడి బొటన వేలితో కుడి ముక్కు రంధ్రాన్ని గట్టిగా పట్టుకుని ఎడమ ముక్కు రంధ్రం ద్వారా గాలి పీల్చాలి.
5 నుంచి 10 సెకన్ల పాటు ఇలా శ్వాసను పీల్చండి. తర్వాత బొటనవేలుని కుడి నాసికా రంధ్రానికి పైన వదలండి. దాని ద్వారే శ్వాస వదలండి. తర్వాత ఎడమ ముక్కు రంధ్రాన్ని మధ్య వేలితో గట్టిగా మూయాలి.
10 నుంచి 15 సెకన్ల పాటు ఇలానే చేయండి.

ధనురాసనం..

ధనురాసనం.. వంగిన విల్లు లాంటి ఈ పోశ్చర్ లివర్‌కి చాలా మంచిది. మీ కడుపు నేలను తాకేలా నేలపై పడుకోండి. కాళ్ళని కొద్దిగా దూరంగా పెట్టి చేతులు శరీరం వైపులా ఉంచండి.

మీ చేతలతో పాదాలను పట్టుకుని సున్నితంగా పట్టుకోండి. ఇప్పుడు గాఢంగా పీల్చి ఛాతీ, కాళ్ళని పైకి ఎత్తండి.
మీరు ఎంతసేపు వీలైతే అంతవరకు ఇలానే ఉండండి.
తర్వాత మెల్లిగా సాధారణ స్థితికి రండి. ఈ ఆసనంతో ఊపిరితిత్తులు, కాలేయానికి చాలా మంచిది. కాలేయ పనితీరు కూడా పెరుగుతుంది.

అథోముఖ స్వనాశన..

ముందుగా నిలబడాలి.
ఆ తర్వాత మెల్లిగా చేతలని వంచుతూ మీ శరీరాన్ని త్రిభుజాకారంలో ఉండేలా చూసుకోండి. ఇప్పుడు నెమ్మదిగా తలని పైకి ఎత్తండి. మోకాళ్ళని కొద్దిగా వంచి కాళ్ళని బయటికి చాచాలి. శ్వాస తీసుకుంటూ వదలండి.

నవాసన..

ముందుగా చాప మీద నేరుగా పడుకోండి. రెండు చేతులని పక్కకి ఆనించి పెట్టండి. దీర్ఘంగా శ్వాసని పీలుస్తూ వదలండి. ఒకేసారి కాళ్ళు, శరీర భాగాన్ని నడుముపైకి ఎత్తండి.
పెల్విస్ మాత్రమే నేలపై ఉండేలా చూసుకోండి.
తర్వాత నెమ్మదిగా రెండు చేతులని పైకెత్తి మోకాళ్ళ మధ్య నిటారుగా ఉండాలి.
దీనిని చేయడం వల్ల శరీరంలోని కండరాలన్నీ ఫ్లెక్సీబుల్‌గా మారి. కడుపు ప్రాంతంలో ఫోకస్ చేయడం వల్ల లివర్‌కిచాలా మంచిది. ఈ పొజిషన్‌లో 5 నిమిషాలు ఉండాలి.

AP 4PG 27 11 2024 wednesday qxp_Layout 1 26-11-2024 09:53 PM Page 4



# "లైగర్" బ్యూటీని టార్చర్ చేసింది ఎవరు?.. ఎవరికీ చెప్పుకోలేక డిప్రెషన్‌లోకి





తాకిడి సౌత్ లో మరీ ముఖ్యంగా మన తెలుగు సినిమాలో బాగా ఉందని చెప్పాలి. అలా హిందీ సినిమా నుంచి తెలుగు హీరో, తెలుగు దర్శకునితో వర్క్ చేసిన టాప్ అండ్ యంగ్ హీరోయిన్స్ లో నటి అనన్య పాండే కూడా ఒకామె అని చెప్పాలి.

కాగా హిందీలో అనన్యకి మంచి ఫాలోయింగ్ ఉంది. కానీ తెలుగులో మాత్రం ఆమె ఎన్నో అంచనాలు పెట్టుకున్న చిత్రం "లైగర్" భారీ డిజప్పాయింట్మెంట్ ని మిగిల్చింది. కాగా ఈ సినిమాలో అనన్య సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ సరసన హీరోయిన్ గా నటించగా పూరి జగన్నాథ్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం తెలుగు సహా హిందీలో భారీ డిజాస్టర్ అయ్యింది.

కాగా ఈ యంగ్ బ్యూటీని ఒక ఆగంతకుడు చాలా డిస్ట్రబ్ చేసాడని చెప్పుకొచ్చింది. అయితే అనన్య హిందీలోనే తన కెరీర్ స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే. కాగా హిందీలో ఆమె ఎంట్రీ తర్వాత మంచి మార్కులు వచ్చినప్పటికీ సోషల్ మీడియాలో పలు నెగిటివ్ కామెంట్స్ కూడా వచ్చేవి. అయితే అవి తన దృష్టికి వచ్చినపుడు చాలా బాధ పడేదాన్నని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

కావాలని నెగిటివ్ ప్రచారం చేసేవాడని అనన్య తెలిపింది. అతని కారణంగా చాలా డిప్రెషన్ లోకి వెళ్లానని ఆమె చెప్పుకొచ్చింది. అతను అనన్య క్లాస్ మేట్ అంటూ ఆమె సినిమాలోకి వచ్చాకా అన్నీ పచ్చి అబద్ధాలు చెబుతుంది అని ప్రచారం చేసేవాడని ఆమె గుర్తుచేసుకుంది. ఈ పరిణామాలు తనని చాలా లో స్టేజ్ లోకి తీసుకెళ్లింది అని అనన్య తెలిపింది.

అయితే ఆ సమయంలో డిప్రెషన్ లోకి వెళ్లిన తాను అందులో నుంచి బయటకి వచ్చేందుకు ఒక థెరపీ కూడా తీసుకున్నాను అని ఆమె చెప్పింది. రీసెంట్ గా ఆమె నటించిన చిత్రం "సిటిఆర్ఎల్" అనే సైబర్ థ్రిల్లర్ ఓటిటిలో రిలీజై మంచి రెస్పాన్స్ సొంతం చేసుకుంది.

కాగా ఈ చిత్రాన్ని ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ వారు స్ట్రీమింగ్ కి తీసుకురాగా ఇది కాకుండా అమెజాన్ ప్రైమ్ వీడియోలో "కాల్ మీ బే" సిరీస్ తో వచ్చింది. అందులో హిట్ అయ్యిన తర్వాత ఇపుడు దీనికి సీజన్ 2 రాబోతుంది. ఇవి మినహా శంకర అనే సినిమాలో అనన్య నటిస్తుంది. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. అనన్యను వేధించిన ఆ అజ్ఞాత వ్యక్తి ఎవరంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.




# అక్కినేని కోడలా మజాకా.. నేషనల్ లో కాదు.. ఇంటర్నేషనల్ లెవెల్ లో..!



శోభితా ధూళిపాళ్ల.. ఈ అమ్మడు పేరు తెలియని సిని ప్రియులుండరు. ఒకప్పుడు నటిగా, తెలుగు అమ్మాయిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. ఇటీవల అక్కినేని నాగ చైతన్యతో ఎంగేజ్ మెంట్ చేసుకుని అక్కినేని కోడలిగా పరిచయమయ్యింది. ఈ ఎంగేజ్ మెంట్ తరువాత శోభితా మోస్ట్ పాపులర్ సెలబ్రిటీగా గుర్తింపు తెచ్చుకుంది. దీంతో ఈ అమ్మడుపై మరింత ఫోకస్ పెరిగింది. ప్రస్తుతం ఈ బ్యూటీ ఓ ప్రతిష్టాత్మక అవార్డుకు నామినేట్ అయింది. స్టేట్ లెవల్, నేషనల్ లెవల్ ఫిల్మీ అవార్స్ కో కాదు. ఇంటర్నేషనల్ అవార్డుకు నామినేట్ అయింది. ఇంతకీ అక్కినేని కోడలు ఏ అవార్డుకు నామినేట్ అయ్యిందంటే?

బాలీవుడ్ మూవీతో ఫేమస్ అయినా శోభిత వాస్తవానికి తెలుగు అమ్మాయే. కాలేజ్ డేస్ లోనే మోడలింగ్ లోకి అడుగుపెట్టింది శోభిత. ఇండియాలో ప్రముఖ మోడల్స్ శోభిత పేరు తెచ్చుకుంది. శోభిత బ్యూటీ కంటెస్ట్ ల్లో పాల్గొని పలు టైటిట్ లను సొంతం చేసుకుంది. ఆ తరువాత నటనపై ఆసక్తితో ఇండస్ట్రీలో అడుగుపెట్టింది శోభిత. తొలిసారి విక్కీ విశాల్ హీరోగా అనురాగ్ కశ్యప్ దర్శకత్వంలో రూపొందిన 'రామన్ రాఘవ్ 2.0' మూవీలో నటించింది. ఆ తర్వాత 'చెఫ్','కళాకంది'అనే హిందీ చిత్రాల్లో తన నటనతో మెప్పించింది. తరువాత అడివి శేష్ హీరోగా నటించిన 'గూఢచారి'తో టాలీవుడ్ అడుగుపెట్టింది శోభితా. మేడ్ ఇన్ హెవెన్, ది నైట్ మేనేజర్, మేజర్ మూవీస్ తో తెగ పాపులారిటీ సంపాదించుకుంది.

ఇదెలా ఉంటే.. శోభిత దూళిపాళ్ల.. ప్రపంచంలోనే ప్రతిష్టాత్మక ఎమ్మీ అవార్డుల నామినేషన్స్ లో నిలిచింది. ఈ ఏడాది ఎమ్మీ అవార్డులను ఇంటర్నేషనల్ అకాడమీ ఆఫ్ టెలివిజన్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ అందజేస్తుంది. 52వ అంతర్జాతీయ ఎమ్మీ అవార్డుల ఈవెంట్ య-యూఎస్‌లోని న్యూయార్క్‌లో నిర్వహిస్తున్నారు. ఈ ఈవెంట్ కు ఇండియన్ కమెడియన్, నటుడు వీర్ దాస్ తొలిసారి వ్యాఖ్యతగా వ్యవహరించనున్నారు. 14 విభాగాల్లో అందజేసే ఈ అవార్డు కోసం ఈ ఏడాది 21 దేశాల నుంచి 56 మంది నామినేషన్స్‌లో ఉన్నారు.

అనిల్ కపూర్, ఆదిత్య రాయ్ కపూర్, శోభితా ధూళిపాళ్ల నటించిన వెబ్ సిరీస్ 'ది నైట్ మేనేజర్' .. ఎమ్మీ అవార్డ్స్ 2024 లో బెస్ట్ డ్రామా సిరీస్ విభాగంలోనామినేట్ అయ్యింది. ఈ సిరీస్ లెస్ గౌట్టెస్ డి డైయు (డ్రాప్స్ ఆఫ్ గాడ్) (ఫ్రాన్స్), ది న్యూస్ రీడర్ – సీజన్ 2 (ఆస్ట్రేలియా), ఐయోసి ఎల్ ఎస్పియా అర్రెపెంటిడో – సీజన్ 2 (అర్జెంటీనా)లు ఈ అవార్డు కోసం పోటీపడుతున్నాయి. మరోవైపు.. 14 కేటగిరిలలో భారత్ నుంచి ఎన్నికైన.. మొదటి సిరీస్ గా రికార్డ్ సృష్టించింది. దీంతో చిత్ర బృందం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. మరి ఈ డ్రామా సిరీస్ కు అవార్డు దక్కుతుందో లేదో చూడాలి.

# పుష్ప 2 టికెట్ రేట్ల పెంపు.. పవన్ కళ్యాణ్ నిర్ణయమేంటి?



పాన్ ఇండియా లెవెల్ లో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ పుష్ప 2. అల్లు అర్జున్- సుకుమార్ కాంబోలో తెరకెక్కిన పుష్ప1 ఎలాంటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆ భారీ బ్లాక్ బస్టర్ మూవీకి సీక్వెల్ గా వస్తుందే పుష్ప 2. ఈ భారీ బడ్జెట్ మూవీ డిసెంబర్ 5న విడుదల కానుంది. ఈ మోస్ట్ అవైటెడ్ మూవీ విడుదల దగ్గర పడుతున్న కొద్ది.. సినిమాపై హైప్స్ పెంచేలా కొత్త కొత్త రూల్స్ పుట్టుకొస్తున్నాయి. తాజాగా సినిమా టికెట్ల ధరలపై ఉత్కంఠ నెలకొంది. ఇంతకీ సినిమా టికెట్ల ధరలు ఏ రేంజ్ లో ఉండబోతున్నాయో? మూవీ మేకర్ల ప్రతిపాదనను ఏపీ సర్కార్ ఆమోదిస్తుందా అనేది చర్చనీయంగా మారింది.

అల్లు అర్జున్ హీరోగా రష్మిక మందాన హీరోయిన్ గా తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ పుష్ప 2. ఈ సినిమా డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే ఈ సినిమాపై ఎక్కడలేని అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటివరకు ఈ మూవీ నుంచి విడుదలైన పోస్టర్స్, ట్రైలర్, సాంగ్స్ కు అద్భుతమైన స్పందన వస్తుంది. పుష్ప 2 లోని స్పెషల్ సాంగ్ ఎక్కడలేని రెస్పాన్స్ రావడంతో మూవీ పై మరింత అంచనాలు పెరిగాయి. అయితే టికెట్ల ధరలు పెరుగుతాయని చర్చ సోషల్ మీడియాలో జోరుగా సాగుతుంది. పుష్ప 2 కోసం మల్టీప్లెక్స్ లో నే కాకుండా సింగిల్ స్క్రీన్ లలో కూడా టికెట్లు ధరలు భారీగా పెరుగుతాయని ప్రచారం జరుగుతుంది.

ప్రస్తుతం భారీ భారీ బడ్జెట్ సినిమాలు విడుదల అవుతున్న నేపథ్యంలో సినిమా టికెట్ల రేట్లు పెంచుకునే విధంగా ప్రభుత్వాలు కూడా అనుమతిస్తున్న విషయం తెలిసిందే. పుష్ప 1 విడుదల సమయంలో ఏపీలో టికెట్ ధరలు చాలా తక్కువగా ఉండడంతో మూవీ మేకర్స్ కు నష్టం వాటిల్లింది. అయితే పుష్పటుకి అలాంటి విషయాలు జరగకుండా మూవీ మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు టిక్కెట్లు ధరలు పెంచుకునేలా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను అనుమతులు కోరినట్టు సమాచారం. ఈ మేరకు ప్రభుత్వాలు కూడా పుష్ప 2 టికెట్ల రేట్లను పెంచేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి.

ఇన్ పుట్ ప్రకారం.. పుష్ప 2 కి ఏపీలో మొదటి రోజు సింగిల్ స్క్రీన్ థియేటర్‌లలో రూ.265 నుంచి రూ.324 పెంచేందుకు అనుమతి కోరగా.. అలాగే మల్టీ ప్లెక్స్‌ల్లో రూ. 354 నుంచి రూ.380 వరకు పెంచే విధంగా అనుమతులు ఇవ్వాలని మూవీ మేకర్స్ కోరినట్టు సమాచారం. ఈ ధరలు కనీసం మొదటి రోజు వరకు లేదా 7 నుంచి 11 రోజుల వరకు వసూళ్లు చేసే విధంగా ప్రభుత్వం నుంచి అనుమతి కోరినట్టు తెలుస్తోంది.

ఇన్ పుట్స్ ప్రకారం.. పుష్ప 2 మూవీ మేకర్స్ ప్రతిపాదన ఏపీ సర్కార్ దృష్టికి వెళ్లినట్టు తెలుస్తోంది. వారి ప్రతిపాదనలకు ఏపీ సర్కార్ కూడా సానుకూలంగా స్పందించేనా? పవన్ కళ్యాణ్ ఏం అడ్డు చెబుతారనే అనుమానాలు అల్లు అభిమానుల్లో మొదలయ్యాయి. ఈ మూవీ మేకర్స్ ప్రతిపాదనపై ఏపీ సర్కార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. ఇక తెలంగాణ ప్రభుత్వం కూడా భారీ సినిమాలకు టికెట్ రేట్లు పెంచుకొని అవకాశం కల్పిస్తుండడంతో పుష్ప 2 కూడా రేట్లు పెంచుకునే అవకాశం లేకపోలేదు అంటూ మూవీ ట్రేడర్స్ అంచనా వేస్తున్నారు.

మరోవైపు.. పుష్ప 2 ఫస్ట్ షో టికెట్ ను వేలం పద్ధతిలో అమ్మబోతున్నారనే ప్రచారం జరుగుతుంది. ఒకవేళ ఇదే గనుక జరిగితే.. పుష్ప ఓపెనింగ్స్ రోజే బాక్సాఫీస్లో కలెక్షన్ల సునామి రాకమానదు. దాదాపు రూ. 1500 కోట్ల కలెక్షన్లు రాబడుతుందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వెయ్యి కోట్లకు పైగా ప్రీ రిలీజ్ బిజినెస్ చేసిన ఈ సినిమా సరికొత్త రికార్డులను నమోదు చేయడం ఖాయంగా కనిపిస్తోంది. మరి డిసెంబర్ 5 నుండి పుష్ప రాజ్ ఇండియన్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రూలింగ్ చేస్తాడు వేచి చూడాలి.

# మెకానిక్ రాకీ రివ్యూ అండ్ రేటింగ్

హైదరాబాద్ లోనే కాలేజీ చదువుతూ చదువుతూ తనకి ఆ చదువు సరిగా అబ్బకపోవడంతో రాకీ(విశ్వక్ సేన్) ని తన గ్యారేజ్ లోనే మెకానిక్ గా పెట్టేస్తాడు వాళ్ళ నాన్న(నరేష్). అలా తన గ్యారేజిలో మెకానిక్ పనులు , ఇంకోపక్క డ్రైవింగ్ స్కూల్ పెట్టుకొని వచ్చే కస్టమర్స్ కి డ్రైవింగ్ నేర్పిస్తూ విశ్వక్ సేన్ లైఫ్ లీడ్ చేస్తాడు. ఈ సమయంలో మాయ(శ్రద్దా శ్రీనాథ్) ఓ ఇన్స్యూరెన్స్ ఏజెంట్ ని అంటూ అక్కడ డ్రైవింగ్ నెక్కుర్చుకోవడం కోసం వస్తుంది. ఆమెకి డ్రైవింగ్ నేర్పించే సమయంలో విశ్వక్ సేన్ తన గతాన్ని చెప్పడం స్టార్ట్ చేస్తాడు.

అందులో తన లవ్ ప్రియా (మీనాక్షి చౌదరి) తో లవ్ ట్రాక్ ఏంటి? అలాగే ఆమె అన్నయ్య(విశ్వదేవ్ రాచకొండ) తో స్నేహం, వాళ్ళ కుటుంబానికి జరిగిన విషాదం అలాగే విశ్వక్ సేన్ కి కూడా జరిగిన ఓ విషాదం తర్వాత మరిన్ని సమస్యల్లో పడతాడు. హైదరాబాద్ లోనే పేరు మోసిన ల్యాండ్ బ్రోకర్ రంకిరెడ్డి(సునీల్) తో వైరం ఏంటి? దానికి మించి విశ్వక్ సేన్ ఎదుర్కొన్న పీకల్లోతు కష్టాల నుంచి ఎలా బయటపడతాడు అనేది సినిమాలో మెకానిక్ రాకీ అసలు కథ..


విశ్వక్ సేన్ కి మాస్‌లో మంచి ఫాలోయింగ్ ఉంది. అలాగే తన స్క్రిప్ట్ సెలక్షన్ కూడా బాగుంటుంది అని ఒక మార్క్ కూడా ఉంది. కానీ తన లైనప్ పరమ రొటీన్ గా మారింది ఏంటని చాలా మంది ఈ సినిమా ట్రైలర్ చూసి అనుకోని ఉంటారు. అయినప్పటికీ ఏదో చేసి రిలీజ్ కి తీసుకొచ్చాడు మాస్ కా దాస్. కాగా ఆ ట్రైలర్ లలో చూపించినట్టుగానే పరమ రొటీన్ గా చికాకు తెప్పించేలా వెరీ బిలో యావరేజ్ గా ఫస్టాఫ్ అంతా సాగుతుంది.

కొన్ని సీన్స్ అంత నవ్వు కూడా తెప్పించవు, పాటలైతే అనవసరంగా సినిమాని సాగదీసినట్టుగా అనిపిస్తాయి. అలాగే అంతా ఫ్లాట్ కథనంలా కొనసాగుతూ ఒక బోర్ ఫస్టాఫ్ లా అనిపిస్తుంది. ఇక ఇంటర్వెల్ కి వచ్చే నాటికి చిన్నగా ఓ ట్విస్ట్ తో ఆత్రుత మొదలవుతుంది. ఇలా ఒక డల్ ఫస్టాఫ్ చూసిన తర్వాత ఆడియెన్ కి సెకండాఫ్ నుంచి మొదలవుతుంది అసలు ట్రీట్మెంట్. పూర్తిగా ఫస్టాఫ్ కి భిన్నంగా క్రేజీ లెవెల్లో సెకండాఫ్ స్క్రీన్ ప్లే కనిపిస్తుంది.

ఇక్కడ విశ్వక్ సేన్ స్క్రిప్ట్ సెలక్షన్ తప్పు కాదు అని థియేటర్ లో ఆడియెన్స్ తమ మైండ్ సెట్ మార్చుకొని ఆద్యంతం నెక్స్ట్ ఏం జరుగుతుంది అని ఆసక్తిగా ఎదురు చూస్తారు. కాగా ఈ క్రమంలో వచ్చే కొన్ని మైండ్ బ్లాకింగ్ ట్విస్ట్ లు నెక్స్ట్ లెవెల్లో ఉంటాయి. కొన్ని రోల్స్ ని అయితే అసలు ఆ రేంజ్ లో ఊహించలేం. వీటితో మాత్రం ఒక పక్కా పైసా వసూల్ సినిమా చూసిన అనుభూతి. ముఖ్యంగా మాస్ ఆడియెన్స్ కి ఈ సినిమా బాగా ఎక్కుతుంది. ముఖ్యంగా సెకండాఫ్ ని దర్శకుడు రవితేజ ముళ్ళపూడి సాలిడ్ థ్రిల్ ఎలిమెంట్స్ తో డిజైన్ చేసి మంచి ట్రీట్ అందించాడు. వీటి అన్నిటిని మించి వీరు ఇచ్చిన ఆన్లైన్ స్కామ్ అలర్ట్ మెసేజ్ దానిని మాస్ స్క్రీన్ ప్లే తో చెప్పడం బాగుంది.

ఇక నటీనటుల పెర్ఫామెన్స్ ల విషయానికి వస్తే.. ఈ సినిమాలో మెయిన్ లీడ్ అంతా మంచి నటన అందించారు అని చెప్పాలి. సినిమాలో హైలైట్స్ అండ్ సర్ప్రైజ్ మాత్రం విశ్వక్ సేన్ అండ్ శ్రద్ధా శ్రీనాథ్ లు అని చెప్పాలి. సెకండాఫ్ లో తమ రోల్స్ లో వారు చూపించిన షేడ్స్ అయితే అదిరిపోయాయి. అప్పటి వరకు ఒక యాంగిల్ లో కనిపించిన వీరు తర్వాత వారిలోని గ్రే షేడ్ ని అద్భుతంగా పండించారు.

విశ్వక్ సేన్ అయితే తన మాస్ కా దాస్ అనే ట్యాగ్ కి పక్కా నిర్వచనంగా కనిపిస్తాడు. తన డైలాగ్స్ కానీ లుక్స్, ఫైట్స్ ఇంకా పలు ఎమోషనల్ సీన్స్ ని చాలా బాగా చేసాడు. ఇంకా యంగ్ బ్యూటీ మీనాక్షి చౌదరి మంచి రోల్ డీసెంట్ నటనతో పాటు సెకండాఫ్ లో విశ్వక్ తో ఓ సాంగ్ లో డాన్స్ అదరగొట్టి గ్లామర్ షో కూడా చూపించి ఆకట్టుకుంటుంది. ఇక 35 చిన్న




కథ కాదు ఫేమ్ యువ నటుడు విశ్వదేవ్ రాచకొండ ఈ సినిమాలో మంచి రోల్ లో కనిపించాడు. అలాగే విలన్ రోల్ లో సునీల్ ఇంప్రెస్ చేస్తాడు. ఇంకా నరేష్, హైపర్ ఆది, వైవా హర్షలు నవ్విస్తారు.

సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే.. సినిమాలో ప్రొడక్షన్ వ్యాల్యూస్ బాగున్నాయి. నేపథ్యానికి తగ్గట్టుగా గ్యారేజీ సెట్స్, మిడిల్ క్లాస్ ఇంట్లో సెటప్ లు ఇలా ఆర్ట్ వర్క్ బాగుంది. అలాగే ఎడిటింగ్ లో పాటలు అన్నీ తీసేసినా పర్వాలేదు. అలా చేస్తుంటే కథనం ఇంకా గ్రిప్పింగ్ గా మారి ఉండొచ్చు. జేక్స్ బీట్స్ బాగున్నాయి. సెకండాఫ్ లో స్క్రీన్ ప్లే నడిపించిన విధానం బాగుంది. ఇంకా నటీనటుల కాస్ట్యూమ్స్, డైలాగ్స్ బాగున్నాయి. సినిమాటోగ్రఫీలో కొన్ని షాట్స్ కొత్తగా ట్రై చేశారు.

ఫైనల్ గా చూస్తే.. ఓ సాధారణ మెకానిక్ షెడ్ లో మెకానిక్ డ్రైవింగ్ స్కూల్ నడుపుకునే కుర్రాడు ఇచ్చిన మాస్ ఎంటర్టైనర్ ఇది అని చెప్పొచ్చు. ఎక్కువ రివీల్ చేయకూడదు కానీ సెకండాఫ్ లో విశ్వక్ రోల్ హైలైట్ గా కనిపిస్తుంది. సినిమాలో టచ్ చేసిన సోషల్ ఇష్యూ దాని అనుగుణంగా మాస్ ట్రీట్మెంట్ డెఫినెట్ గా థ్రిల్ చేస్తుంది. కాకపోతే సినిమాలో ఫస్టాఫ్ మాత్రం ఆకట్టుకోదు. ఇది పక్కన పెడితే థియేటర్స్ లో క్రేజీ ట్విస్ట్ లతో మాస్ కథనంని ఇష్టపడే ఆడియెన్స్ మెకానిక్ రాకీ ని తప్పకుండా వీక్షించవచ్చు.

PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com